## వరద బాధితులకు జయశ్రీ దంపతులు విరాళం

దర్మవరం రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



పుట్టిన రోజు సందర్భంగా మంత్రికి గిఫ్ట్‌ను అందజేస్తున్న దృశ్యం

ఇటీవల కొన్ని రోజుల కిందట విజయవాడలో తీవ్రదశలో వరదలు వచ్చి విజయవాడ వాసులు ఎన్నో ఇబ్బందులకు గురి కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు ప్రజలు తమదైన శైలిలో రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారు. ఇందులో భాగంగానే జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, భర్త రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి నరసింహులు, దంపతులు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు లక్షలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ దంపతులకు కృతజ్ఞథలు తెలియజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ.. మా గ్రీన్ కో అండ్ కంపెనీద్వారా ఇటీవలే ఐదు కోట్లు విలువచేసే చెక్కును కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా తాను కళాకారిణి కావున సత్యకుమార్ చిత్రాన్ని డ్రాయింగ్ ద్వారా వేసి వారికి జన్మదిన క ఆనుకగా అందించడం జరిగిందని తెలిపారు. తన చిత్రపటాన్ని డ్రాయింగ్ రూపంలో వేసి ఎంతగానో ఆశ్చర్యపరితులను చేసిన జయశ్రీ డాక్టర్ నరసింహులు దంపతులకు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎలుగుబంటి సంచారం.. భయాందోళనలో ప్రజలు

అగళి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ఎలుగుబంటి సంచరిస్తున్న దృశ్యం

ఎంఎం పాళ్యం సమీపంలో ఇందిరమ్మ కాలనీ నుంచి గ్యారగొండనపల్లికి పోయే రోడ్డులో ఎలుగుబంటి సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రానికి కూడా అతి సమీప ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం జరుగుతోంది. దీనిని చూసిన రైతులు గొర్రెల కాపర్లు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అటవి శాఖ వారు చొరవ తీసుకుని ఎలుగుబంటిని బంధించి జూలో వదలాలని విచ్చల విడిగా సంచరించడం మూలంగా తమకు ఇబ్బంది కరంగా ఉందనిప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

అగళి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మంగళవారం రోజు అగళి ఉన్నత పాఠశాల ఆర్డిటి భవనంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. 17వ తేది మంగళవారం ఈ శిభిరాన్ని బెంగుళూరు శంకర్ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ వైద్య శిభిరానికి స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరు అవుతారని ఈ అవకాశాన్ని కంటి చూపు సరిగా కనపడని వారు, ఇబ్బందులు పడుతున్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉరవకొండలో యుటీఎఫ్ సొంత భవన నిర్మాణానికి శంకుస్థాపన

- ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



నూతన భవన నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమం దృశ్యం

ఉరవకొండ పట్టణంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీ ఎఫ్) ప్రాంతీయ కార్యాలయ సొంత భవన నిర్మాణానికి భూమిపూజ కార్య క్రమం సోమవా రం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సహాధ్యక్షులు రామప్పచౌ దరి, జిల్లా కార్యదర్శి సంజీవ్‌కుమార్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక గవిమఠం వెనుకాల కొనగోలు చేసిన స్థలంలో భవన నిర్మా నానికి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో యుటీఎఫ్ తాలుకా స్థాయిలో సొంత భవనం ఏర్పాటు చేసుకొంటుండటం గర్వకారణమన్నారు. గత 10 సంవత్సరాలుగా యుటీఎఫ్ ఉద్యమ అవసరాలు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి యుటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం అద్దె భవనంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. యుటీఎఫ్ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తీ అయిన సందర్బంగా డిసెంబర్ 14, 15, 16, 17 తేదీల్లో స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడలో జరుగుతాయన్నారు. స్వర్ణోత్సవాల సందర్బంగా ప్రాంతీయ కార్యాలయం సొంత భవనం నిర్మాణం కోసం స్థలం కొనగోలు చేసి శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించడం సంతోషకరమన్నారు. భవన నిర్మాణానికి యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సహకరించాలని ఈ కార్యాలయం అనేక ఉద్యమాలకు కేంద్రంగా మారుతుందని, ఉపాధ్యాయులకు అనేక సేవలను అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, ఉమాపతి, విడపనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మినారాయణ, రఘు,వజ్రకరూరు మండలఅధ్యక్ష ప్రధానకార్యదర్శులుపవన్ మురళి, జయరాములు, మండల కార్యదర్శి ఇస్లాంబాషా, ప్రాంతీయ కార్యాలయ కార్యదర్శి బండయ్య, నాయకులు నాగరాజు, శ్రీధర్, గిరి, రాజశేఖర్, చంద్రమోహన్, అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రీ సత్యకృపా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల విరాళం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మంత్రికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

ఇటీవల కొన్ని రోజుల కిందట విజయవాడలో తీవ్రంగా వరద రావడంతో విజయవాడ ప్రజలు అష్ట కష్టాలు పడుతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కూడా తమవంతుగా సహాయ సహకారాలను అందిస్తోంది. ఇందులో భాగంగానే పట్టణంలోని శ్రీ సత్యకృప మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు విజయవాడ వరద బాధితులకు కొరకు వారిని ఆదుకునే విద్యార్థులు అందరూ కలిసి 50వేల రూపాయలను చందాగా వేసుకొని, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కరస్పాండెంట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు చెక్కును అ ందజేశారు. ఈ కార్యక్రమంలో డోలా పెద్దిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సాగు, తాగునీటిని అందించడం ద్వారానే దుర్భిక్ష పరిస్థితులకు పరిష్కారం..!

- 19న జరిగే ఐఏబీ సమావేశంలో టీబీ డ్యాం, హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవాపై చర్చించాలి
- ఉరవకొండలో విలేఖరుల సమావేశంలో అనంతపురం సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడం ద్వారానే దశాబ్దాల తరబడి ఎదుర్కొంటున్న దుర్భిక్ష పరిస్థితులకు పరిష్కారం లభిస్తుందని అనంతపురం జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. పార్టీ ఉరవకొండ నియోజక వర్గ కార్యవర్గ సమావేశం సోమవారం పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సి.జాఫర్ మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీ ద్వారా 32.5 టీఎంసీల నీటిని తెచ్చుకొని ఆ నీటిని క్రమపద్ధతిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 10న దురదృష్టవశాత్తు తుంగభద్ర డ్యాం 19వగేటు వరద ఉధృతికి కొట్టుకుపోయిందన్నారు. దీనికి కేంద్ర జలసంఘం పర్యవేక్షణ లేకపోవడం, ఏపీ,కర్నాటక, తెలంగాణ ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమన్నారు. అయితే విశ్రాంత ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడు నేతృత్వంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ప్రాణాలకు తెగించి స్టాప్‌లాగ్ గేటును ఏర్పాటు చేయడంతో 70 టీఎంసీలకుపైగా నీటి వృధా అరికట్టగలిగారన్నారు. ఇందుకోసం బోర్డు 5 కోట్ల రూపాయలకు పైగా వ్యయం చేసిందన్నారు. ఈ క్రమంలోనే తుంగభద్ర గేట్లన్నీ మార్చాల్సిందేనని సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) మాజీ ఛైర్మెన్ ఏకే బజాజ్ నేతృత్వంలోని కమిటీ బోర్డుకు స్పష్టం చేసిందన్నారు. ఏ డ్యాం గేట్లయినా 45 ఏళ్లు మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తాయని పేర్కొందన్నారు. తుంగభద్ర డ్యాం గేట్లు 70 ఏళ్లుగా పనిచేస్తున్నాయని తుప్పు పట్టినపుడు దాన్ని తొలగించి రంగులు వేస్తూ ఉండటంవల్ల వాటి మందం తగ్గిందని తద్వారా బలహీనంగా మారాయని స్పష్టం చేసిందన్నారు. ఈ కారణంగానే 19వ గేటు కొట్టుకుపోయిందని తెలిపిందన్నారు. డ్యాం భద్రత దృష్ట్యా 33 గేట్లు మార్చి వాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చాలని, స్పష్టం చేసిందన్నారు. ఒక్క గేటు ఏర్పాటుకు 8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని 33 గేట్లు మార్చాలంటే 264 కోట్లు అవుతుందని చెబుతున్నారన్నారు. గేటుఎత్తడానికి, దించడానికి వీలుగా హైడ్రాలిక్ హాయిస్ట్ వంటి అధునాతన వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే అదనంగా మరో 100 కోట్ల వరకు వ్యయం అవుతుందని లెక్కలు వేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలు నీటి కేటాయింపులు, ఆయకట్టు ఆధారంగా దామాషా పద్ధతుల్లో భరించాల్సి ఉంటుందన్నారు. హెచ్‌ఎల్‌సీ ఆధునికీకరణ పూర్తీ చేయకపోవడంవల్ల చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితులు ఉన్నాయన్నారు. 105 కిలో మీటరు వరకు కర్నాటక పరిధిలో కాలువ బాగా ఉందని అక్కడి నుండి ఆధునికీకరణ పూర్తీ కాలేదన్నారు. హెచ్‌ఎల్‌సీ ఆధునికీకరణ పనులు పూర్తీ చేస్తే 2,600 క్యూసెక్కులు ఉన్న కాలువ సామర్థ్యంను 4,200 క్యూసెక్కులకు పెంచుకోవచ్చన్నారు. హంద్రీనీవా సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. హంద్రీనీవా నీళ్లు పొలాలకు చేరాలంటే డిస్ట్రిబ్యూటరీలు, పిల్లకాలువల నిర్మాణం పూర్తీ చేయాల్సి ఉందన్నారు. అయితే ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 5,000 క్యూసెక్కుల నుండి 10,000 క్యూసెక్కులకు పెంచుతామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. కాలువ వెడల్పు పెంచాలి, లైనింగ్ వేయాలి, కాలువ సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచాలని టీడీపీ హయాంలో ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 3.45 లక్షల ఎకరాలకు తాగునీటిని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించే హంద్రీనీవాను పూర్తీ చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఆయకట్టుకు నీటిని అందించి ప్రజల సాగునీటి అవసరాలను తీర్చాలని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో 19న కలెక్టరేట్‌లో జరిగే ఐఏబీ సమావేశంలో కోరబోతున్నామని సి.జాఫర్ వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజవర్గ కార్యదర్శి మల్లికార్జున, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మునాఫ్, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, కూడేరు మండల కార్యదర్శి నారాయణమ్మ, సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, గణేష్, వరప్రసాద్, వ్య.కా.సం నియోజకవర్గ అధ్యక్షుడు మలరాయుడు, రైతు సంఘం నాయకులు రమణ, ఏఐఎస్ఎఫ్ కార్యదరి ్శ హరున్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి లేనిలోటు దేశానికి పూడ్చలేనిది..!

- సంతాప సభలో ఏచూరి సేవలను కొనియాడిన వక్తలు

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త




సీతారాం ఏచూరి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, మాజీ నాయకులు, సానుభూతిపరులు

కమ్యూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి లేనిలోటు పార్టీకే కాదు దేశానికి పూడ్చలేనిదని వక్తలు పేర్కొన్నారు. సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారాం ఏచూరి సంతాప సభ సోమవారం పట్టణంలోని ఎస్.కె.ఉన్నత పాఠశాల గేటువద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓ,నల్లప్ప, ఎంపీపీ యం.నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాల నుంచి అంచెలంచెలుగా ఎదిగి సీపీఎంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంటేరియన్‌గా ఏచూరిచేసిన సేవలు అజరామరం అన్నారు. కార్మికులు, కర్షకులు, తాడిత, పీడిత ప్రజల అభ్యున్నతికై ఏచూరి చేసిన పోరాటాలు నేటి తరాలకు స్పూర్తిదాయకమన్నారు. మరణం అనంతరం కూడా తన భౌతికకాయాన్ని పరీక్షల కోసం ఏయిమ్స్‌కు అందించిన గొప్ప వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, విద్యావేత్త డి.ఎర్రిస్వామి, జిల్లా కమిటీ సభ్యుడు క్రిష్ణమూర్తి, వజ్రకరూరు మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం నాయకులు బి.జ్ఞానమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దముష్టూరు వెంకటేశులు, సీపీఎం మాజీ నాయకుడు డి.సాధిక్‌బాషా, మాజీ వార్డు సభ్యుడు సుద్దల వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు శీనప్ప, మురళి, రవికుమార్, వెంకటేశులు, వీరాంజినేయులు నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి

గుడిబండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ర్యాలీగా వెళ్తున్న ముస్లిం సోదరులు

మండల కేంద్రంలో మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మస్జిద్ నుంచి బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముత్తువలి, రజాక్ సాబ్, షబ్బీర్, షాబు, గౌస్ పీర్, అబ్దుల్ ఘని తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని 108 వాహనం

గుడిబండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండల ప్రజలకు 108 వాహనం అ ందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజలు అత్యవసర సేవల కోసం 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడాల్సిన 108 వాహనం మండల కేంద్రంలోనరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో గత కొన్ని రోజులుగా మూలన పడింది. 108 వాహనాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారని, మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని 108 వాహనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి

- దాదాపు లక్ష రూపాయలు నష్టం

గుడిబండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



చనిపోయిన గొర్రెలు

మండల పరిధిలోని ఎంఎస్ తాండా గ్రామంలో విద్యుత్ వైర్లు తెగిపడి ధైవలి భాయి అనే మహిళకు చెందిన 8 గొర్రెలు ఒక మేక విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం మహిళా పొదుపు సంఘంలో రుణం తీసుకొని పెట్టుబడి పెట్టి గొర్రెలు, మేకలు పెంచుకుంటూ జీవనం చేస్తున్నానని సోమవారం తెల్లవారుజామున విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి చెందడంతో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం కలిగిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

## యువతి, యువకులకు ఉపాధి అవకాశంకై మెగా జాబ్ మేళా



జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికన నిరుద్యోగ యువతికి నియామక పత్రాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో గల గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు ద్వారా మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకుల కోసం మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతి, యువకులు ఒక్కటే ఆలోచించాలి ఉద్యోగం చిన్నాదా పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉ న్నత స్థితికి తీసుకెళ్తుందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా ద్వారా దాదాపు 160 మ ందిని ఎంపిక చేసుకోవడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు ఎమ్మెల్యే రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు కృతజ్ఞథలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, దాసిరెడ్డి అమర్‌రాజా కంపెనీ ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

తాడిమర్రి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సోమవారం తాడిమర్రిలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్‌డిఏ కూటమి సభ్యులతోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగస్వామి, భాస్కర్‌గౌడ్, గణేష్, పక్కీరా రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**నార్సింపల్లిలో..** మంత్రి సత్యకుమార్ జన్మదిన సందర్భంగా నిడిగల్లు సర్పంచు భూషణ్ ఆధ్వర్యంలో నార్సింపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. వృద్ధులకు మటన్ బిర్యాని అందజేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింపల్లి గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## వేడుకగా నితిన్ సాయి జన్మదిన వేడుకలు

తాడిమర్రి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



బర్త్‌డే కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

గోనుగుంట్ల వరదాపురం సూరి కుమారుడు నితిన్ సాయి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు వేడుకగా జరుపుకున్నారు. ధర్మవరం పట్టణంలోని ప్రియాంక నగర్‌లో గోనుగుంట్ల కార్యాలయంలో అభిమానులు కేక్‌కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో నితిన్‌సాయి పేరిట అనేక సేవా కార్యక్రమాలను ఆయన తండ్రి గోనుగుంట్ల సూర్యనారాయణ నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి ఆనందోత్సహాల మధ్య సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుజాతమ్మ, అరవింద్‌రెడ్డి, సాహెబ్‌బి, ప్రభావతి, త్రిరువీధులప్ప స్వామి, రామ్మూర్తినాయుడు, వీరన్న, చెన్నారెడ్డి, దర్శనమల నాగరాజు, 40వ వార్డు నాగరాజు, కార్యకర్తలు, సూరి అభిమానులు పాల్గొన్నారు. నితిన్‌సాయి జన్మదిన వేడుకలు ఇలాంటివి మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## నూతన మహిళా కమిటీ ఏర్పాటు

గుత్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త




నూతన కార్యవర్గం ఎంపికైన దృశ్యం

ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కమిటీ ఏర్పాటైంది. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలిగా రాధాదేవి, కార్యదర్శిగా కృష్ణవేణి, కోశాధికారిగా గీతతో పాటు పలువురితో కమిటీఏర్పాటైంది. ఆర్యవైశ్యులఅభివృద్ధికి పాటుపడతామనికమిటీ పేర్కొంది.

## రెడ్‌డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

గుంతకల్లు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త




రక్తదానం చేస్తున్న దృశ్యం

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా రెడ్‌డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మూడు చోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, మస్తాన్‌వలి దర్గా వద్ద, టిబి రోడ్డులో ఏర్పాటు చేసిన శిబిరాలకు విశేష స్పందన కానవచ్చింది. అబ్దుల్‌రజాక్, పీర్‌సాబ్, ప్రభుత్వ ఖాజీ, మౌళానాముఫ్తీ, మన్సూర్ ఆలీసాబ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై శిబిరాలను ప్రారంభించారు. దాదాపు 200 మందికిపైగా ముస్లిం సోదరులు స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు, గోపి బ్లడ్ బ్యాంకుకు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌డ్రాప్ ఫౌండర్ రహిమాన్, అధ్యక్ష, కార్యదర్శులు గులాంమహమ్మద్, షఫి, భగత్‌సింగ్ బ్లడ్ డోనర్ ఫౌండర్ నాగరాజు, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ రంజాన్, ప్రాణదాత బ్లడ్ డోనర్లు తిప్పన్న, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

అమరాపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



హిందూ సోదరులు విందు అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో మహమ్మద్‌ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కా మదీనా నమూనాలను పూలతో అలంకరించి ప్రత్యేక ట్రాక్టర్‌లో వుంచి జామియా మసీదు నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వైసిపి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీవినాయక సేవా సమితి సభ్యులు మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా ర్యాలీలతో వెళుతున్న ముస్లిం సోదరులకు విందును వినాయకుని సన్నిదానం ముందు అందచేశారు. ఇందులో కమిటీ సభ్యులు కెఎన్ఎం శివకుమార్‌యాదవ్, వాదిరాజ్‌గుప్తా, సప్లయర్స్ రఘు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముతవల్లీలు, పేరేహుదా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఎఎస్ఐ రామాంజినేయులు, హెడ్‌కానిస్టేబుల్ మధుసూదన్, కానిస్టేబుల్ శ్రీనాథ్, శ్రీరంగప్ప, నవీన్‌కుమార్‌లు బందోబస్తు నిర్వహించారు.

## కారు - ద్విచక్రవాహనం ఢీ

- వ్యక్తికి తీవ్రగాయాలు


అమరాపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



గాయపడిన దృశ్యం

మండల కేంద్రం సమీపంలోని మద్దనకుంట క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు కారు, ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. ఉదుగూరు పక్క నుండి వస్తున్న కారు మద్దనకుంట గ్రామం వైపు నుండి వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్రవాహనం నడుపుతున్న కర్ణాటక రాష్ట్రం టిఎన్ కోటే గ్రామానికి చెందిన శివన్న అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బైకు వెనుక కూర్చున్న లక్ష్మన్న అనే వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. తక్షణం వారిని అమరాపురం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సిరా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు

విడపనకల్లు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మహమ్మద్‌ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో ముస్లింలు సోమవారం భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక బస్టాండ్ నుండి మసీదు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ప్రవక్త సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని వారు తెలిపారు. మహమ్మద్‌ప్రవక్త ప్రపంచానికి శాంతి, కరుణ, ఐక్యత గురించి తెలియచేశారని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో సైతం ర్యాలీలు చేపట్టారు. అనంతరం దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## సత్యకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రశేఖర్

మడకశిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త;



సత్యకుమార్‌ను సన్మానించిన చంద్రశేఖర్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి కేక్‌ను అందరికి పంచిపెట్టారు.

